అక్టోబర్ 2018

# వార్తలు@

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)





ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఐఎపిబి) కౌన్సిల్ సభ్యుల సమావేశానికి ఎల్విపిఇఐ స్థానికంగా ఆతిథ్యమిచ్చింది. సంస్థలో సెప్టెంబర్ 13-14 తేదీలలో నిర్వహించిన మరియు ఐఎపిబిని రూపొందించే విభిన్న కూటమిని ప్రతిబింబించే పారస్పరిక చర్చల శృంఖలలో ప్రపంచ నలుమూలలనుంచి వచ్చిన దాదాపు 500మంది ప్రతినిధులు పాల్గొన్నారు. గుళ్ళపల్లి ప్రతిభారావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ఐకేర్) 20వ వార్షికోత్సవాలుకూడా ఈ సమావేశ సమయంలోనే జరిగాయి.

ఎల్విపిఇఐ వ్యవస్థలోని బయో-మెడికల్ మరియు ఆపరేషన్ థియేటర్ సాంకేతిక సిబ్బందికి 'ప్రివెంటివ్ మైంటెనెన్స్ అండ్ ఆపరేషన్ మెథడ్ ఆఫ్ సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ బై ఆల్కాన్' అంశంపై ఒక శిక్షణా సదస్సును సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించారు. ఈ శిక్షణవలన 32మంది సాంకేతిక సిబ్బంది ప్రయోజనం పొందారు.





వ్యవస్థలోని పీడియాట్రిక్ ఆప్తల్మాలజీ ఫాకల్టీ మరియు ఫెల్లోలకు సెప్టెంబర్ 2వ తేదీన విశాఖపట్నం ప్రాంగణంలో ఒక సరికొత్త బైనాక్యులర్ విజన్ మరియు ఆర్థోప్టిక్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఇందులో ప్రత్యేక అభ్యాస లక్ష్యాలు: మంచి రిఫ్రాక్షన్ చేయడం; బైనాక్యులర్ విజన్ (బివి) ప్రక్రియలను అర్ధంచేసుకోవడం; పట్టకాలను అర్ధంచేసుకోవడం; మరియు పట్టకాలను నిర్దేశంచగలగడం; ఆంబ్లియోపియా-యాంటీ-సప్రెషన్ చికిత్సలో ప్రస్తుత ప్రక్రియలను అర్ధంచేసుకోవడం; సవరణ దుస్సంకోచ చికిత్సకై నిబంధనలను అర్ధంచేసుకోవడం.

ఆక్యులోప్లాస్టీ సర్జికల్ క్లాస్ 2018 నాలుగు ఉత్తమ సంస్థలకు చెందిన 40మంది ఆక్యులోప్లాస్టీ పూర్వవిద్యార్థుల మరియు ఫాకల్టీల ఒక సమ్మేళనం. డా నందిని బోత్ర సమన్వయపరచిన ఈ సమ్మేళనంలో పాల్గొన్న సంస్థలు: శంకర నేత్రాలయ, చెన్నై; శ్రీ శంకరదేవ నేత్రాలయ, గువహాటి; అరవింద్ ఐ హాస్పిటల్, మధురై; మరియు ఎల్విపిఇఐ, హైదరాబాద్. ఈ వర్క్‌షాప్ ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలోని నూతన అత్యాధునిక ఓఆర్ సముదాయంలో నిర్వహించబడింది.





సెప్టెంబర్ 2వ తేదీన జరిగిన ఐకాన్ 2018 ఒక ప్రత్యేక కంటి కాన్సర్ సమావేశం. ఇందులో భారతదేశంలోని అన్ని పెద్ద కంటి ఆసుపత్రుల ప్రతినిధులతోసహా 125మంది పాల్గొన్నారు. అమెరికాలోని ఫిలడెల్ఫియాలో ఉన్న విల్స్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో పాథాలజీ సేవల అధిపతి డా రాల్ఫ్ సి ఈగిల్ జూ. కీలక ప్రసంగకర్త. ఆసక్తిదాయకమైన కేసు ప్రదర్శనలతోపాటు ఇందులో కంటి కాన్సరులోని వివాదాస్పద అంశాలపై చర్చలు మరియు వాదోపవాదాలు జరిగాయి.

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు

'హ్యూమన్ డిఎస్ఎ ఫింగర్ ప్రింటింగ్ ఫర్ ఫోరెన్సిక్ అండ్ అదర్ అప్లికేషన్స్' అంశంపై హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నొస్టిక్స్‌లో ఐఎన్ఎస్ఎ సీనియర్ సైంటిస్ట్ డా జయరామన్ గౌరీశంకర్ సెప్టెంబర్ 12వ తేదీన డా రుస్తం డి రంజీ రోటరీ పురస్కారం మరియు ఉపన్యాసాన్ని వెలువరించారు.



డా రాల్ఫ్ సి ఈగిల్ జూ., చీఫ్ ఆఫ్ పాథాలజీ సర్వీస్, విల్స్ ఐ హాస్పిటల్; ప్రొఫెసర్ ఆఫ్ ఆప్తల్మాలజీ & పాథాలజీ, సిడ్నీ కిమ్మెల్ మెడికల్ కాలేజ్; అతిథి ఉపన్యాసం – 'వోసిటి అండ్ పాథాలజీ: హిస్టోపాథలాజికల్ కోరిలేషన్'; సెప్టెంబర్ 5.

డా సోనియా గుహా, స్టాఫ్ సైంటిస్ట్, జూల్స్ స్టెయిన్ ఐ ఇన్‌స్టిట్యూట్, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజిలస్; అతిథి ఉపన్యాసం – 'ఎమర్జింగ్ న్యూరోబయాలజీ ఆఫ్ ది ఆర్‌పియీ: ది కేస్ ఆఫ్ మాక్యులర్ డీజెనరేషన్ అండ్ ఆక్యులర్ ఆల్బినిజం': సెప్టెంబర్ 11.

డా ఆర్ డి రవీంద్రన్, అరవింద్ ఐ కేర్ సిస్టం, మధురై; అతిథి ఉపన్యాసం – 'ఇంటిగ్రేటింగ్ పేషంట్ సేఫ్టీ కల్చర్ ఇంటు అవర్ ప్రాక్టీస్'; సెప్టెంబర్ 13.

ప్రొఫెసర్ సెర్జ్ రెస్నికోఫ్, విజిటింగ్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్; ప్రెసిడెంట్, థియా ఫౌండేషన్; ప్రెసిడెంట్ & ఛైర్, వోపిసి ఫ్రాన్స్; ఛైర్, ఇంటర్నేషనల్ కోలిషన్ ఎగైనెస్ట్ ట్రాకోమా; అతిథి ఉపన్యాసం– 'హౌ ఆర్ గ్లోబల్ అండ్ రీజినల్ ఎస్టిమేట్స్ జెనరేటెడ్? ఫ్రం డబల్యూహెచ్‌వో టు ది ఎక్స్‌పర్ట్ గ్రూప్'; సెప్టెంబర్ 14.

డా జెర్రీ ఫాహన్లో బ్రౌన్, సీఈవో, జాన్ ఎఫ్ కెన్నెడీ మెడికల్ సెంటర్, మోన్రోవియా, లైబీరియా; అతిథి

ఉపన్యాసం – 'ఇబోలా రెస్పాన్స్ ఇన్ లైబీరియా అండ్ ఐ సింప్టమ్స్'; సెప్టెంబర్ 18.

డా డేవిడ్ నాష్, డీన్, జెఫర్సన్ కాలేజ్ ఆఫ్ పాప్యులేషన్ హెల్త్; ది రేమండ్ సి అండ్ డోరిస్ ఎన్ గ్రాన్డోన్ ప్రొఫెసర్ ఆఫ్ హెల్త్ పాలసీ; అతిథి ఉపన్యాసం – 'పాప్యులేషన్ హెల్త్ ఇన్ ది యూఎస్'; సెప్టెంబర్ 28.

33వ జాతీయ నేత్రదాన పక్షోత్సవంలో భాగంగా ఆగస్ట్ 25-సెప్టెంబర్ 8వ తేదీల మధ్య ఎల్విపిఇఐ వ్యవస్థ అంతటా రోగులు, వైద్య సిబ్బంది, స్థానిక ఎన్జీవోలు మరియు సాధారణ ప్రజలకు నేత్రదాన సంబంధిత అవగాహనా ప్రసంగాలు, ర్యాలీలతో సహా ఒక అవగాహనా కార్యక్రమాల శృంఖలను నిర్వహించారు.



## గౌరవాలు & పురస్కారాలు

రోహిత్ ఖన్నా ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఐఎపిబి) ట్రస్టీల బోర్డు సభ్యుడిగా ఎన్నికయ్యారు.



తపస్ రంజన్ పది ఆగస్ట్ 31వ తేదీన నైజీరియా పీడియాట్రిక్ ఆప్తల్మాలజిస్ట్స్ అండ్ స్ట్రాబిస్మస్ సొసైటీ (ఎన్ఐపిఓఎస్ఎస్) నిర్వహించిన 7వ మర్లిన్ మిల్లర్ ఉపన్యాసాన్ని వెలువరించారు. ఇది క్వీన్ ఎలిజబెత్ డైమండ్ జూబిలీ ట్రస్ట్ (క్యూఈడిజెటి) మద్దతునిస్తున్న ఇండియా–నైజీరియా మెంటార్‌షిప్ ప్రాజెక్ట్ ఆన్ ఆర్ఓపిలో ఒక భాగం.

విట్రియో రెటినా సొసైటీ ఆఫ్ ఇండియా (విఆర్ఎస్ఐ)చే జయ్ ఛబ్లానీకి ప్రారంభ నంపెరుమాళ్సామి యువ పరిశోధకుడి పురస్కారం ప్రదానం చేయబడింది. ఈ గుర్తింపులో భాగంగా ఆయన 'కొరోయ్డల్ బయోమార్కర్స్'పై తన కృషిని డిసెంబర్‌లో జైపూర్‌లో జరగబోయే విఆర్ఎస్ఐ వార్షిక సమావేశంలో ప్రదర్శిస్తారు.


గుంటూరు విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 15వ తేదీన ఇంజనీర్స్ దినోత్సవాలలో అషుతోష్ రిచారియా సన్మానించబడ్డారు. ఆయన 'హౌ స్ట్రాంగ్ వాల్యూస్ ఇన్ ఇంజనీరింగ్ డిసిప్లిన్ కాన్ హెల్ప్ అమెలియోరెట్ మెడిసన్ ఎస్పెషల్లీ ఆప్తల్మాలజీ' అనే అంశంపై ప్రసంగించారు.





## వార్షికోత్సవాలు

గుళ్ళపల్లి ప్రతిభారావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ఐకేర్) 20వ వార్షికోత్సవ మైలురాయిని సెప్టెంబర్ 15వ తేదీన జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమైన ఉన్నతాధికారులలో కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా; తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్ శ్రీ ఈఎస్ఎల్ నరసింహన్; ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్యూహెచ్ఓ) ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ డైరెక్టర్ డా పూనం ఖేత్రపాల్ సింగ్; ఐఎపిబి అధ్యక్షులు శ్రీ బాబ్ మార్క్ ముల్లన్; ఐఎపిబి చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పీటర్ హాలాండ్; ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఆప్తల్మాలజీ ఇమ్మీడియెట్ పాస్ట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హ్యూ టైలర్; మరియు జెనీవాలోని ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన డా మరియా అలర్కోస్ సీజా మొరేనో మరియు డా ఈవో కోకర్ ఉన్నారు.










ఎల్విపిఇఐలోని బోస్టన్ సైట్ లెన్స్ మాన్యుఫాక్చరింగ్ లాబ్ తన మొదటి వార్షికోత్సవాన్ని సెప్టెంబర్ 13వ తేదీన జరుపుకున్నది. గత సంవత్సరం ఈ లాబ్‌లో 500+ లెన్సులు తయారుచేయబడ్డాయి. ఉచితరోగులకు ఇవ్వబడిన 75 లెన్సులతోసహా అందులో 70% ఎల్విపిఇఐలో ఉపయోగించబడ్డాయి. మిగిలినవి భారతదేశంలోని పదిమంది నమోదైన భాగస్వాములకు పంపిణీ చేయబడ్డాయి.

2వ వార్షికోత్సవం – రొంపిచెర్ల, కారెంపూడి, బెల్లంకొండ విజన్ సెంటర్లు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 1 సెప్టెంబర్

9వ వార్షికోత్సవం – సంతనూతలపాడు విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 1 సెప్టెంబర్

13వ వార్షికోత్సవం – కిస్మత్‌పూర్ విజన్ సెంటర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా; 1 సెప్టెంబర్

14వ వార్షికోత్సవం – నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ విజన్ సెంటర్లు (నాగర్‌కర్నూల్ జిల్లా), కొత్తకోట విజన్ సెంటర్ (వనపర్తి జిల్లా), తెలంగాణా; 1 సెప్టెంబర్

2వ వార్షికోత్సవం – అచ్చంపేట, ఫిరంగిపురం విజన్ సెంటర్లు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 2 సెప్టెంబర్

9వ వార్షికోత్సవం – కొత్తపట్నం విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 2 సెప్టెంబర్

5వ వార్షికోత్సవం – చీమకుర్తి విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 5 సెప్టెంబర్

1వ వార్షికోత్సవం – తూముకుంట విజన్ సెంటర్, మేడ్చల్ జిల్లా, తెలంగాణా; 13 సెప్టెంబర్

6వ వార్షికోత్సవం – నేరడిగొండ విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా; 24 సెప్టెంబర్

1వ వార్షికోత్సవం – ఉరవకొండ విజన్ సెంటర్, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్; 26 సెప్టెంబర్

## ప్రారంభోత్సవాలు

సెప్టెంబర్ 11వ తేదీన జరిగిన ఒక స్మారక సమావేశంలో ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలోని సైట్ సేవర్స్ ఏట్రియంను శామ్ బాలసుందరం స్మృతిలో అంకితం చేసారు. అంతేకాక, ఆప్తల్మాలజీలో లైబీరియా–ఎల్విపిఇఐ రెసిడెన్సీ శిక్షణా కార్యక్రమాన్ని కూడా ఆయనకు అంకితం చేసారు. శామ్ సంస్థకు ఒక గొప్ప రాయబారేకాకుండా రోగులకు, సందర్శకులకు, భాగస్వాములకు మరియు సహోద్యోగులకు అత్యంత ఆప్తుడు కూడా.



**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ–మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భువనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ–మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ–మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ–మెయిల్: KVC-appointment@lvpei.org